# గురుభక్తకొండ దుర్గగొండలు

## చిత్రము ౨



1 చైత్యాలయము 1. వాయువ్యము నుండి కనబడునది



2 చైత్యాలయము 1. ఆగ్నేయమునుండి కనబడునది



3 చైత్యాలయము 1, యందలి సింహాసనము: ఆగ్నేయమునుండి కనబడునది.



4 చైత్యాలయము 1.కి తూర్పుననుండు విహారము.

241. మహాప్నోతి యాజుషః కృష్ణయసుధీః।[౧౬౪*॥] ఆత్రేయగోత్రజో ధీమాన్ తిప్పయస్య త
242. నూద్భవః। వరాపస్తంబసూత్ర శ్రీవేదయో త్రాప్లః127వృత్తికః[౧౬౫*] కాశ్యపాన్వయ[జ]
243. స్సూను స్సనః భట్టస్య యాజుషః। గంగయో త్రాశ్నుతే చార్ధః126వృత్తిం విప్రవర[స్సు]
244. ధీః[౧౬౬*॥] తింమాభట్టాత్మా128సంభూతో గౌనమాన్వయ సంభవః। కొండయో గుణినాం
245. శ్రేష్ఠో యాజుషో త్రాప్లః127వృత్తికః[౧౬౭*॥] తి[ం*]మావధానిన స్సూను హారితాన్వయసంభ
246. వః। కోవిదః కొండయో త్రాప్లః127వృత్తిం మహాప్నోతి యాజుషః[౧౬౮*॥] కుత్సగోత్రసముద్భూ
247. తో129 శ్రీగోవిందావధానినా। అత్రైకవృత్తికావేతా శ్రీమత్కొండయ130పు
248. త్రయా। [౧౬౯*॥] కామయాఖ్య సుధీసూను ర్లోహితాన్వయసంభవః। ధీమాన్ నపాల

ఆ యిదవ రేకు: రెండవప్రక్క

249. యాజ్ఞీఖ్యో యాజుషో త్రాప్లః 127 వృత్తికః [౧౭౦*॥] నంనస పెద్దభట్టస్య యా
250. జుషః కాశ్యపాన్వయః। పెద్దభట్టో భవ ప్యర్ధ 131 వృత్తిమాన్ విప్రభూసురః [౧౭౧*॥] భా
251. రద్వాజాన్వయోద్భూత స్సనీరప్పయ నందనః। వరాపస్తంబసూత్ర శ్రీనర
252. యో త్రాప్లః127వృత్తికః[౧౭౨*॥] కాశ్యపాన్వయజో ధీమాన్ నంనంభట్ట తనూద్భవః। నాగ
253. యో త్రాప్లః127వృత్తి శ్రీవరాపస్తంబసూత్రజః[౧౭౩*॥] భారద్వాజాన్వయో ధీమాన్ నంనం
254. భట్టాత్మసంభవః। శ్రీమత్తెలుంగయాఖ్యో యాజుషో త్రాప్లః127వృత్తికః[౧౭౪*॥] సోమ[యా]
255. ఖ్య సుధీసూను హారితాన్వయసంభవః। యాజుషో త్రాప్లః 127 వృత్తిః శ్రీ తిప్పయో
256. ధీమతాంవరః[౧౭౫*॥] సవాఽభట్టస్య సూను శ్రీ కౌశికాన్వయసంభవః। అబ్బాభట్టో
257. భవ త్యేకవృత్తిమాన్ విప్రయాజుషః[౧౭౬*॥] భారద్వాజాన్వయోద్భూతో వేదయస్యాత్మసంభవః। యా
258. జుషః శింగయాభిఖ్యో వృత్తిమేకాం మహాప్నుతే[౧౭౭*॥] భారద్వాజాన్వయోద్భూతో యాజుషః
259. కామయాత్మజః। శ్రీమాన్తింమయ నామాఖ్యో వృత్తిమేకాం మహాప్నుతే[౧౭౮*॥] వ
260. ల్లంభట్టతనూజ [శ్*] శ్రీ కౌశికాన్వయసంభవః। వృత్తిమేకాం మహాప్నోతి గుండయో
261. యాజుషస్సుధీః[౧౭౯*॥] సూనుః శ్రీసూరుభట్టస్య భారద్వాజాన్వయోద్భవః। ఏకాం మల్లాల
262. భట్టాఖ్యో వృత్తి మేత్యైతి యాజుషః 132[౧౮౦*॥] సూనూ రాఘవభట్టస్యయాజుషః కాశ్యపాన్వయః।
263. అత్రైకాంవృత్తి మభ్యేతి శింగాభట్టో ద్విజోత్తమః[౧౮౧*॥] లప్పియాఖ్యసుధీసూను స్తింమయో
264. ధీమతాంవరః। అర్ధవృత్తి మహాప్నోతి యాజుషః కుత్సగోత్రజః[౧౮౨*॥] లోహితాన్వయసంభూ
265. తో యాజుషోప్పయ 109నందనః। అర్ధవృత్తి మవాప్నోతి గంగయోత్ర ద్విజోత్తమః [౧౮౩*॥] నం
దనః పె
266. ద్దిభట్టస్య కౌశికాన్వయసంభవః। యాజుషోమరయాభిఖ్య స్సుధీ ర త్రార్ధవృత్తికః [౧౮౪*॥] హా
267. రితాన్వయసంభూతో యాజుషోమరయాత్మజః। అర్ధవృత్తిమహాప్నోతి కొండయోభూసురా 133
268. గ్రణీః [౧౮౫*॥] హరితాన్వయసంభూతః కామాభట్టాత్మసంభవః। వరాపస్తంబసూత్ర [శ్*] శ్రీయర్ర
యో త్రా
269. ర్ధవృత్తికః [౧౮౬*॥] కాశ్యపాన్వయజన్సూను రప్పయాఖ్య 109 స్యధీమతః। పురుషోత్తమ భట్టాఖ్యో
యాజు

**126.** 'అర్ధవృత్తిం' అని. **127.** ం త్రార్ధం అని. **128.** 'తింమాభట్టాత్మం' అని. **129.** ంసముద్భూతో' అని. **130.** 'శ్రీమత్కొండయం'? **131.** ంత్యర్ధం అని. **132.** ంవృత్తిమత్యైతియాజుషః' అని. ఇచ్చట నేవియో అక్షరముల దిద్దుబాటులు కలవు. **133.** ఇచ్చట ఏవియో దిద్దుబాటులు కలవు.

సంస్కృతభాష సైతము పాశ్చాత్యభాషయు నొకదాని యుక్ భాషనుండి యుద్భవించినట్లు వ్రాసియుండిరి. కాని వారిలో గొందరు నిష్పక్షపాతబుద్ధితో సంస్కృతమునకు సకలభాషాజననీత్వము నొసంగక పోలేదు. అట్టి వారల సదభిప్రాయములను నేకరించియు ఫైలాలజీ శాస్త్రానుసారముగాను గ్రంథకర్తలు ప్రాచ్యాసికిగల మాతృపీఠమును సువ్యక్తమొనర్చిరి.

ఈసిద్ధాంతములవలన హిందూదేశ (సప్తసింధుప్రాంతము) మార్యులకు జన్మస్థానమనియును, వారన్యదేశములనుండి యిచ్చటికి వచ్చినవారు కారనియు దస్యులు, కిరాతులు, ద్రావిడులు మొదలగువారెల్లతో చరిత్రగ్రంథముల నేర్కొనబడినవారు సైతము ఆర్యసంతతులవారేయనియు తేలుచున్నది.

ఆంధ్రులందఱును ఆర్యసంతతి చరిత్రమునందలి యథార్థస్థితిని తెలియుటకీగ్రంథపఠనము తోడ్పడునని విశ్వసించెదను. వెల 2-0-0. కాలికో బైండు రు. 2-8-0.

గ్రంథములభించు స్థలము:

మేనేజరు, 'స్వధర్మప్రకాశిని'

బృందావనము, [illegible], [illegible].

మం. వెం. పు.

* * *

# నీతినిధి

ఆంధ్రగ్రంథమాలలోని అయిదవకుసుమ మిది యొక అపూర్వమైన నీతిబోధక గ్రంథము. ఇప్పటికి రెండువేల సంవత్సరములకు పూర్వము భారతీయుడైన బ్రాహ్మణుడెవ్వడో దీనిని సంస్కృతమున రచియించెను. ఆగ్రంథమెట్లో మాతృదేశమునుండి టిబెట్టుదేశమునకుపోయి, యచ్చట ఆదేశభాషలో క్రీస్తుశకము కడపటి శతాబ్దివఱకు తనజీవము నిల్పికొన్నది. పిదప గుణగ్రహణపారీణులైన విబుధుల విజ్ఞానసంపాదనాకాంక్షవలన ఇది చీనాభాషలోనికిని, పిదప ఇంగ్లీషుభాషలోనికిని బరివర్తితమైనది. ఇంగ్లీషుభాషలోనుండి యిప్పుడది తెనిగింపబడినది. తెనిగించినవారు ఆంధ్రలోకమునకు సుపరిచితులైన బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు;

సృష్టియంతయు నియమబద్ధము. పిపీలికాది బ్రహ్మపర్యంతముగల సృష్టిలో నియమనిబంధనములకు లోబడని దేదియు లేదు. అందువలన మానవుడును నియమనిబంధనాబద్ధుడు. హద్దుమీరి ప్రవర్తించెనా, ఆతడు బహువిధములగు కష్టములకు లోనై యాతని జీవితము విధ్వస్తముకావలసినదే. మానవుని సత్ప్రవర్తనలోకప్రాప్తికి నియమబద్ధమైన యైహికజీవితము ఒకటియే, సాధనము. ఆ సాధనక్రమమును నిరూపించునవి జీవితనిబంధనసూత్రములు. బహుకాలసంచితానుభవజ్ఞానసంపన్నులైన విజ్ఞపురుషులుకాని అట్టి సూత్రములను చేయజాలరు. అట్టి దివ్యసూత్రముల ప్రోవే ఈ 'నీతినిధి'.

పంచతంత్రమువలె నీతిబోధకమయ్యును, తద్వలె క్రీతితో కాంచిపెట్టి కాలక్షేపమ్ము, గురునివలె నుత్తమధర్మముల నుపదేశించుచును, స్నేహితునివలె హితము చెప్పుచు మానవజన్మమును సార్థకపఱచుచుండుటయే ఈ 'నీతినిధి' యొక్క పరమోద్దేశము.

అనువాదకులు 'ఆంగ్లభాషనేరనివారు' అయినను, 'పూర్తిగదిద్ది' చేటతెనుగున నీరచనము చేసిరి. 'ఆంగ్లభాషనేరని' లోపమును యమకాలంకారశోభితమైనవారి మధురకవితీర్చినది. రచనమునందలి యందములైన సామెతలచేతను, చక్కని తేటతెనుగుపదములచేతను గ్రంథము చదువుటకింపుగను, ముచ్చటగనున్నది. కాని గంభీరార్థభావములు సంకుచితములై చిన్నచిన్నవాక్యములలో నిండి నిగూఢీకృతములౌటచేతను, తెలియంపబడు పలుతెఱంగుల సామెతలచేతను, రచనమునందలి వివిధములైన రీతులచేతను కొన్నికొన్నిపట్టుల విపులమైన వ్యాఖ్యానములేనిదే సుబోధముకాదు. కావున నీగ్రంథమునకు విపులమైన వివరణమున్న నెంతయో ప్రయోజనకారి యగును.

గ్రంథము రెండువేలయేండ్లక్రిందటనే రచియింపబడినదైనను కొన్నికొన్ని విషయములను గుఱించి యిందలి సూక్తిరత్నము లీయిరువదవ శతాబ్దిలో ప్రబలియున్న యభిప్రాయములనే తెలుపుచుండుట గొప్పవిశేషము.

ప్రాతదైనను గ్రంథము క్రొత్తది. అర్థము తెలిసికొని పారాయణముచేయదగిన గ్రంథము; ఆంధ్రభాషకలంకారప్రాయమైనది. వెల రు. ౧-౮-౦

ఆంధ్రగ్రంథమాల; తపాలుపెట్టె నెం. 212, చెన్నపురి.

సు. సో. శర్మ.

# దుర్వారరక్తి విరక్తియే, దోసకారి!

గున్నేపల్లి అప్పయలింగము గారు

కృతక హృదయుఁడా! నీ వెంత కపట మతివి
నీవు గాఢానురాగమ్ము నిత్యమంచు
నెంచితినిగాని తుదకిట్టు లెన్నరాని
దుస్సహ విచారవార్ధిఁ ద్రోచివైతు
వంచు నించుకేని నెఱుంగనైతి నకట!
పూర్వకృతపుణ్యపరిపాకమునను నీదు
పొందు లభియించెనని మోదమందఁ దలఁచి
గారవించితి; నంతియకాని నిన్నుఁ
గనలి యెఱుఁగను బరిహాసమునకు నైన
నన్ను వేధింప నింతయు న్యాయ మగునె!

మున్ను గావించు వాగ్దానమును గణించి
తేటపఱచితి నీపరాధీన స్థితి
యక్రమమటంచుఁ దప్పెనె? యంతమాత్రఁ
గనుకలఁక వానిమెడ నీపకళిక వోలె
నద్దిరా! నీకు నపరాధ నైతిఁ గాని
దలఁప నాయెడ దోసమ్ము గలదె? చెపుమ!

నన్ను వంచించుటయె ప్రధానముగ నెంచి
పరవధూటీ కటాక్షకింకరుఁడ వగుచు
సంచరించుట సుంతయు సైఁప లేక
మనసుపడి నాఁటి రేయి నీ కనిపియున్న
వలపుజాబైన నీప్రాపుఁ బడయఁ జేసి
సౌఖ్య మిడుమంచు నెంచితి; నంతెకాని
యదియె నీవిరక్తికి హేతువగుచు నిట్లు
దుర్భరవిషాదవహ్నిలోఁ ద్రోయు ననుచు
స్వప్నమందేని నెఱుఁగ నీపాదమాన!

నిన్ను ప్రేమార్తిఁ బాటించి నిలుపలేదొ?
నీవిహిత కృత్యములయందు నెనసి లేనొ?
నీమనోభావములఁ గాంచు నేర్పు లేదొ?
నీ నయోపాయములు మెచ్చి నమ్మ గననొ?
నీ యెడల నేను గావించు నేరమేమొ?

ఎట్లు దుఃఖాబ్ధిఁ ద్రోయ నూహించినావొ?
మానసోన్మాదము నను నీ వంపినట్టి
కుటిల సందేశమునఁ గల్గు కొందలమును
మఱవ నేర్తునె? యెన్ని జన్మములకైన?

సోదరీభావమునఁ జూచి యాదరింప
నిచ్చగించితి; నౌర! నీ కిట్టులాడఁ
దొల్లిటి ఋణమ్ము చెల్లినఁ జెల్లుగాక!
అనుఁగుఁ జెల్లెలినౌదు నే? యక్క టకట!

విమలమతులై గురూపదేశమున నలరు
తత్త్వవేత్తలకేని సాధ్యమ్ము కాదు
చెనఁటివై యెట్లు సంతరించితొ విరక్తి?
దుర్వార రక్తి విరక్తియో, దోసకారి!

